# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట


శనివారం 30 మార్చ్ 2024


## కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

–బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదు

–సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పూజల హరికృష్ణ




వివరాలు 5లో


పి.వీ నరసింహారావుకి భారతరత్న

## తెలుగుతేజానికి దక్కిన గౌరవం..!

- పులకిస్తున్న తెలుగు రాష్ట్రాలు
- నేడు రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు ప్రధానం..!


వివరాలు 8లో




## అధికారుల పర్యవేక్షణ శూన్యం

తాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న అస్పాద్ మహమ్మద్ పల్లి




వివరాలు 5లో


# బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల... విస్తృత స్థాయి సమావేశం

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి , జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్.







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జహీరాబాద్ మెదక్ పార్లమెంట్ నియోజవర్గం లో ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నాడు ఆందోల్ నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్. మాజీ స్పీకర్ బన్సవాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ నన్ను జహీరాబాద్ అభ్యర్థిగా పంపించిన తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ కి పదాభి వందనాలు.పిరికెడు మందితో ఉద్యమం ప్రారంభించి తెలంగాణ సాధించాం.కాంగ్రెస్, బీజేపీల కుట్రలు ప్రజలకు తెలిసిపోయాయి.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు గట్టి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం అయ్యారు.మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిజస్వరూపం ప్రజలకు తెలిసిపోయింది.ప్రతి కార్యకర్త తనకు తానే ఓ కేసీఆర్ అయ్యి.. ప్రజల్లోకి వెళ్లాలి.నన్ను గెలిపిస్తే మన యాస, భాష, మన కష్టనష్టాలు పార్లమెంట్ లో వినిపిస్తా.పార్లమెంట్ లో మీ గొంతుకగా నిలుస్తానాని అనిల్ కుమార్ అన్నారు.మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూఅధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదు.?కాంగ్రేస్ పార్టీ 420హామీలు ఇచ్చింది.ఇవి అమలు చేయడానికి సంవత్సరానికి 3లక్షల కోట్లు కావాలి.ప్రభుత్వ ఆదాయమే 3లక్షల కోట్లు లేదు.అమలు చేయలేని హామీలు ఇచ్చి కాంగ్రేస్ పార్టీ ప్రజలను మోసం చేసింది.పార్టీ నుంచి చెత్త అంతా పోయింది. గట్టి వాళ్లే మిగిలారు.పదవులు, అధికారం, వ్యాపారాల కోసం వచ్చిన స్వార్ధపరులు, మోసకారులే పార్టీ మారుతున్నారు.మోసకారుల లిస్ట్ రాస్తే మొదటి పేరు బిబీ పాటిల్ దే.మొదటి నుంచి గులాబీ జెండా మోసిన కార్యకర్తలు, నాయకులు పార్టీలో ఉన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ 10సంవత్సరాలు అధికారంలో ఉన్నాయి.


వివరాలు 4లో


## మార్పు కోరుకుంటున్నాం..!

### నీలం మధును గెలిపించుకుని తీరుతాం



పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; గత మూడు నెలల క్రితం జరిగిన తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికల్లో ఎవరూ ఊహించని తీర్పు ఇచ్చి తెలంగాణ ప్రజల ఆలోచన ధోరణి నీ యావత్ దేశం అశ్చర్యపోయే తీర్పు ఇచ్చిన తెలంగాణ ప్రజలు త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇదే తీర్పు ఇచ్చి ఇంకోసారి నాయకులకు ఊహించని ఫలితాలు ఇవ్వబోతున్నారని లగ్దారం గ్రామానికి చెందిన యువ నాయకుడు తుంకి చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన తన మద్దతుదారులతో కలిసి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి నీలం మధు ముదిరాజ్ ను గెలిపించి ఢిల్లీ పంపిస్తామని వాగ్దానం చేశారు.నీలం మధు గెలుపు కోసం మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి ప్రతి గ్రామం తిరిగి నియోజకవర్గ ప్రజలను చైతన్యవంతం చేసి నీలం మధు ముదిరాజ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని తీరుతామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని గెలుపు మాదే అని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త అకుంఠిత దీక్షతో ముందుకు సాగి నీలం మధు గెలుపులో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.వయస్సులో చిన్నవాడైనా నియోజకవర్గ ప్రజల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన నీలం మధు ముదిరాజ్ ను మెదక్ నియోజకవర్గం నుండి గెలిపించి ఢిల్లీకి పంపాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. బీ.ఆర్.ఎస్, బి.జె.పి అభ్యర్థుల కంటే నీలం మధు ముదిరాజ్ కు ప్రజల్లో ఆదరాభిమానాలు ఎక్కువే ఉన్నాయని అన్నారు.ఎన్నికలకు ఇంకా సమయం ఉన్న నీలం మధు పై అప్పుడే నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల్లో అనుకూలంగా చర్చ జరుగుతుందని అన్నారు.ఏది ఏమైనప్పటికీ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి కచ్చితంగా నీలం మధు గెలుపు ఖాయమైనట్లే అని అన్నారు.

# ప్రపంచమే ఓ రంగస్థలం ప్రజలంతా అందులో పాత్రధారులు

## హై కోర్ట్ రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రపంచమే ఓ రంగస్థలం మనమంతా అందులో పాత్రధారులమే అని ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్ అన్నారు. ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న మల్లాది గోపాల క్రిష్ణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతధిగా చంద్రకుమార్ పాల్గొని నాటకం ఎంతో ప్రాచీన కళా రూపం అంటూ నేడు ప్రపంచ వ్యాప్తంగా విభిన్న కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. రంగస్థలం మీద విశే షంగా రాణించిన సీనియర్ నటుడు మల్లాది గోపాలకృష్ణను సన్మానించడం హర్షణీయమన్నారు. గోపాలక్రిష్ణ తెలుగు విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు మార్గదర్శిగా ఆహార్యం విభాగంలో ఆధ్యాపకులుగా ఎంతో విశేష సేవలు అందిస్తున్నాయన్నారు అంటూ ప్రశంసి ంచారు. అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదన్నారు. రంగస్థల కార్యక్రమాలకు ఆదరణ తగ్గిపోతున్న దశలో తెలుగు విశ్వ విద్యాలయం విభిన్న కళా విభాగాలను ఏర్పాటు చేసిచేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు. గౌరవ అతిధిగా విచ్చేసిన కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు కృష్ణాదిశేషు మాట్లాడుతూ రంగస్థల కళల విస్తృతికి గోపాలకరిష్ణ చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. ఎన్టీ రామారావు, ఎస్వీ రంగారావు లాంటి మహానటుల ప్రశంసలు గోపాలక్రిష్ణ అందుకున్నారంటు ప్రస్తుతించారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకర్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ సోదరులకు లోక్‌దళ్ శుభాకాంక్షలు

అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః గుడ్ ఫ్రై డే సందర్భంగా క్రిస్టియన్ సోదర కుటుంబాలకు తెలంగాణ లోక్‌దళ్ పార్టీ శుభాకాంక్షలు తెలియజేసింది. శుక్రవారం హిమాయత్ నగర్ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పుళ్లూరి వెంకట రాజేశ్వర్ రావు మాట్లాడారు. శాంతి, సోదర భావం, పరోపకారం, ఎల్లవేళలా పాటిస్తూ..ఉండాలని యేసు క్రీస్తు బోధనలను యువత గుర్తుంచుకోవాలని, అన్ని మతాలను గౌరవించాలని పుళ్లూరి వెంకటరాజేశ్వర్ రావు సూచించారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీ డివిజన్ బీజేపీ అధ్యక్షులు హరీశ్ యాదవ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతంరావు, ఉపాధ్యక్షులు కిలారి మనోహర్, పార్టీ నాయకులు కొండపల్లి చంద్రమోహన్ తదితరులు.

**వెంగళరావునగర్, మేజర్‌న్యూస్:**

# నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : కెపి విశాల్ గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నాయి బ్రాహ్మణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి అభివృాఎద్ధికి నిరంతరం సహకరిస్తానని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్ గౌడ్ పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాయి బ్రాహ్మణ నూతన కమిటీ ఎన్నికలలో గెలుపొందినటువంటి ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు శుక్రవారం కుత్బుల్లాపూర్ గ్రామం, సిపిఆర్ కాలనీలో గల కె.యం.ప్రతాప్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం వారిని అభినందించి వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాయి బ్రాహ్మణ నూతన కమిటీ అధ్యక్షులు గడల



వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వి ఎస్ ఆర్ వెంకటేష్ నాయి, ఛైర్మన్ జే రవీందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ యు వేణుగోపాల్, కోశాధికారి హరిక్రా ఎష్ణ బాలేశ్వర్, ఉపాధ్యక్షులు నారాయణ, గౌరవ అధ్యక్షులు కోటి నరసింహ, సంయుక్త కార్యదర్శి నరేష్ శీను కుమార్, యూత్ అధ్యక్షులు రమేష్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చింటూ రమేష్, సలహాదారులు కాశన్న, కనకయ్య, ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి శివా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షణీయం

## కొలుకుల జైహింద్



కొంపల్లి మేజర్ న్యూస్ : వేసవిలో ముదురుతున్న ఎండలతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షణీయమని బీఆర్ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్ అన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ లో భాగ్యలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీఆర్ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన భాగ్యలక్ష్మి పౌండేషన్ చైర్మన్ మాణిక్య చారికి కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ లో నిత్యం అత్యధికంగా దినసరి కూలీలు, ప్రయాణికులు అధికంగా జనసంచారం ఉన్న ఈ ప్రాంతంలో చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వడ్డెరసంగం రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి మారయ్య, ఎన్ఎంసి కార్పొరేటర్ శ్రీనివాస్, ప్రముఖ వ్యాపారవేత్త దత్తాత్రేయ, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు ఇందిరా గౌడ్, శేషారెడ్డి, సత్య రాజు, డివిజన్ యూత్ అధ్యక్షులు రాయి విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.



# హిందీ మహావిద్యాలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథి ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణచే జ్యోతి ప్రజ్వలన




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): నల్లకుంట లోని హిందీ మహావిద్యాలయ్ కళాశాల 28 మార్చ్2024, గురువారం ఘనంగా వార్షికోత్సవ సంబరాలను జరువుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ , గౌరవ అతిథి ఆర్ గిరిధర్ (డిసిపి) ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ రఘురాం డైరెక్టర్ సిమ్స్ హాస్పిటల్ ,హిందీ మహా విద్యాలయ సమితి అధ్యక్షులు లక్ష్మీ నివాస శర్మ , వైస్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్ ముంచాడా , సెక్రెటరీ షిల్ కుమార్ జాయిన్, జాయింట్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ దత్, ట్రెజరర్ ఎస్.బి.కాబ్రా, ముఖ్య అతిథుల సమక్షంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ఇంటర్, డిగ్రీ, పి.జి. విద్యార్థినీవిద్యార్థులు, కళాశాల సిబ్బంది అందరూ ఈ సంబరంలో పాల్గొన్నారు. సాయంత్రం 4:30 గంటలకు ముఖ్య అతిథులచే దీపప్రజ్వలనం తరువాత ప్రిన్సిపాల్ డా. బాలకుమార్ ప్రారంభ ఉపన్యాసం ఇచ్చారు. కళాశాల యాజమాన్యం, గౌరవ అతిథులు వేదికపై ఉత్తేజపూరితమైన ఉపన్యాసాలను ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన విభిన్న రంగాలకు సంబంధించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీవిద్యార్థులకు ముఖ్య అతిథులచే బహుమతులను సర్టిఫికెట్లను అందించడం జరిగింది. రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణ విద్య ఆవశ్యకత మరియు పరీక్షల ప్రాధాన్యత గురించి మాట్లాడారు. డిసిపి శ్రీ గిరిధర్ పురాణకథలలోని వివరణలతో నైతికవిలువల నిర్మాణం గురించి విద్యార్థులకు తెలువుతూ, ఎంతో స్ఫూర్తిని అందించారు. వైస్-ప్రిన్సిపాల్ శ్రీమతి అశ్వినీసంపూర్కర్ వందన సమర్పణతో పాటు వార్షికోత్సవంలో పాలుపంచుకొన్న అందరికీ ధన్యవాదాలను తెలియజేశారు.



# పిరియడ్ విధానాన్ని రద్దు చేసి 12 నెలలకు కన్సాలిడేటెడ్ జీతం ఇవ్వాలి



## తెలంగాణ రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చరర్ అసోసియేషన్ నేతల డిమాండ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని 145 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న 1600 మందికి పిరియడ్ విధానాన్ని రద్దుచేసి 12 నెలలకు కన్సాలిడేటెడ్ జీతం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చరర్ అసోసియేషన్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్రా ఈశ్వర్ లాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దగ్గు నాయక్ ,కోఆర్డినేటర్ డాక్టర్ బుచ్చిపాల్ రెడ్డి ,వర్కింగ్ అధ్యక్షులు డాక్టర్ హాఫీజ్ మహమ్మద్ లతో కలిసి మాట్లాడారు. తాము 12 నెలలు పని చేస్తున్న జీతం వచ్చేది ఆరు నెలలకు మాత్రమే అని వాపోయారు. ఈ వ్యవస్థ ప్రారంభమైన 2009 నుంచి తమకు ఉద్యోగ భద్రత, జీతభత్యాలు సక్రమంగా లేవని వెల్లడించారు. యుజిసి నిబంధనల ప్రకారం 12 నెలలు ఇవ్వాల్సి ఉన్నా ,తమకు పిరియడ్ వైస్ గా రూ. 390 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. సుప్రీం కోర్ట్ గైడ్లైన్స్ ప్రకారం పీరియడ్ కు రూ. 1500 ఇవ్వాలని ఉన్న, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదని చెప్పారు. విద్యాశాఖ తమతో వెట్టిచాకిరి చేయిస్తూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. 2023 శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ తమకు 50 వేల కన్సాలిడేటెడ్ జీతం ఇస్తామన్న హామీని వంద రోజులు గడిచిన నెరవేర్చక పోవడం తమను బాధిస్తుందని వాపోయారు. తమ హామీని నెరవేర్చాలంటూ మంత్రి శ్రీధర్ బాబును, ప్రొఫెసర్ కోదండరామును కలిసిన తమ సమస్యకు పరిష్కారం ఇంతవరకు లభించలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న తామందరిని ఆటో రెన్యువల్ తో సర్వీసును కంటిన్యూ చేయాలని, ప్రభుత్వ హామీ మేరకు 50 వేల వేతనంతో పాటు 12 నెలలకు ఇవ్వాలని, తమను కాంట్రాక్టు ఎంప్లాయిస్ గా కన్వర్ట్ చేయాలని, ట్రాన్స్ఫర్స్ లేదా ప్రమోషన్ తో డిస్టర్బ్ అయిన తమకు ప్రత్యామ్నయం చూపాలని, ఇ హెచ్ ఎస్ మరియు ప్రమాద బీమా పాలసీ రూ.10 లక్షలు అమలు చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కోశాధికారి పి నరేష్, మహేందర్, శివుడు, ప్రభాకర్, కర్ణాకర్, లక్ష్మణ్, రాకేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ బలోపేతంలో శ్రీలంకకు తోడ్పడుతున్న భారతదేశం

హైదరాబాద్, మేజర్ న్యూస్ : శ్రీలంక కోసం డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (డిపిఐ)ని అభివృద్ధి చేయడంలో భారతదేశం ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. పొరుగు దేశం యొక్క డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను బలోపేతం చేయడానికి శ్రీలంకలోని భారత హైకమిషన్ సాంకేతిక మంత్రిత్వ శాఖకు మద్దతు ఇస్తోంది. భారత హైకమిషన్, శ్రీలంక సాంకేతిక మంత్రిత్వ శాఖ కలిసి కొలంబోలో నిర్వహించిన డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కాన్ఫరెన్స్, డిజిటల్ పరివర్తనే ముందడుగు వేస్తుందని నొక్కిచెప్పే కీలక తీర్మానాలతో ముగిసింది. భారత హైకమిషన్ సోషల్ మీడియా ప్లాట్ఫామ్ 'ఎక్స్'లో ఈ సమాచారాన్ని పంచుకుంది. డిపిఐ సమావేశం యొక్క ప్రత్యక్ష ప్రసారంలో శ్రీలంక అంతటా విశ్వవిద్యాలయాలు పాల్గొన్నాయి అని భారత హైకమిషన్ తెలిపింది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఉన్న అవకాశాలను గురించి తెలుసుకోవడానికి ఈ కాన్ఫరెన్స్ విద్యార్థులను ఎనేబుల్ చేసింది, సేవ డెలివరీ, కమ్యూనిటీ సాధికారత, ఆర్థిక ఆవిష్కరణల పరంగా డిపిఐ యొక్క పరివర్తన సంభావ్యతను అర్థం చేసుకోవడానికి ప్రోత్సహించింది. భారతదేశం సాధించిన డిజిటల్ విజయాలను చూసి ముగ్ధులయిన శ్రీలంక అధ్యక్షుడు రాణిల్ విక్రమసింఘే గత ఏడాది తన భారత పర్యటన సందర్భంగా శ్రీలంకను డిజిటలైజేషన్ రంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రధాని నరేంద్ర మోదీ సహాయం కోరారు. డిపిఐ కాన్ఫరెన్స్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భారతదేశ డిపిఐని ఆదర్శప్రాయమైన మోడల్గా అభివర్ణించారు. శ్రీలంకకు సహాయం చేసినందుకు భారతదేశానికి కృతజ్ఞతలు తెలిపారు. భారత్ డిజిటల్ వ్యూహాలను అవ లంబించడం ద్వారా శ్రీలంక ఎంతో ప్రయోజనం పొందు తుందని ఆయన అన్నారు.



ఈ సందర్భంగా, శ్రీలంకలోని భారత హైక మిషనర్ సంతోష్ ఝా డిజిటల్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో రెండు దేశాల మధ్య సహకార ప్రయత్నాలను నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా, భారత హైకమిషన్ 50 శ్రీలంక స్టార్టప్ల కోసం కెపాసిటీ బిల్డింగ్ వరాఖ్న నిర్వహించింది. ఇందులో స్టార్టప్ ఇండియా నిపుణులు డిజిటలైజేషన్ యొక్క ప్రాథమిక విషయాల గురించి శ్రీలంక వ్యవస్థాపకులు, విద్యార్థులకు తెలియజేశారు. భారతదేశం, దాని 'నైబర్హుడ్ ఫస్ట్' విధానంపై పని చేస్తోంది, వివిధ రంగాలలో శ్రీలంకకు సహాయం చేస్తోంది, ఇప్పుడు డిజిటల్ మౌలిక సదుపాయాలు కూడా ఇందులో ఉన్నాయి.

# పీఎఫ్ క్లెయిమ్స్పై గీతమ్లో చర్చాగోష్ఠి







హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: భవిష్య నిధి ,క్లెయిమ్ చట్టబద్ధమైన అంశాల పునరావలోకనం పై శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో చర్చాగోష్ఠి కార్యక్రమం జరిగింది. హైదరాబాద్ ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (హెచ్ఐపీఏ) నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎఫ్ క్లెయిమ్, ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ కోడ్,2016 (ఐబీసీ)గురించి సవివరంగా చర్చించి, వాటికి పరిష్కార మార్గాలను చూపారు. పటాన్ చెరువు ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్-1 విశాల్ అగర్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొనఈ కార్యక్రమంలో,చార్టర్డ్ అకౌంటెంట్, ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ మల్లికార్జున్ ప్రారంభోపన్యాసం చేశారు. ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్ ర్సీ కోడ్, 2016 (ఐబీసీ) పథకం గురించి కంపెనీ సెక్రటరీ, ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ మహదేవ్ తిరునగరి అవగాహన కల్పించారు. ఉద్యోగుల భవిష్య నిధి ప్రభావం గురించి న్యాయవాది, కంపెనీ సెక్రటరీ షేక్ గౌస్ చర్చించారు. పీఎఫ్ క్లెయిమ్ లపై కేసులు, చట్టాలపై కాస్ట్ అకౌంటెంట్,ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ ఈఎస్ఎస్ఆర్ మూర్తి అవగాహన కల్పించడమే గాక అందులో ఎదురయ్యే సమస్యలను ఎలా సరిష్కరించుకోవాలో వివరించారు. సహజంగా ఎదురయ్యే సమస్యలు, చట్టాలుపే ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్, న్యాయవాది హరిప్రసాద్ అవలోకనాన్ని అందించడం ద్వారా ఈ చర్చా గోష్ఠిని ముగించారు. ఈ చర్చాగోష్ఠిలో హెచ్ఎసీపీఏ సభ్యులు,ఉద్యోగుల భవిష్య నిధి ప్రాంతీయ కార్యాలయం పటాన్ చెరువు, బర్కత్ పుర, మాదాపూర్,కూకట్ పల్లి అధికారులు పాల్గొన్నారు .వారంతా,ఆచరణాత్మక జ్ఞానం, పలు కేసులు, వాటిని పరిష్కరించే విధానాలు, సీఎఫ్ క్లెయిమ్లు వంటి వాటిపై లోతైన అవగాహనను పొందారు. గీతం రెసిడెంట్ డైరక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించడమే గాక, అందులో పాల్గొన్న వారి విజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించడానికి దోహదపడ్డారు. నేర్చుకోవడం, సహకారం, వృత్తిపరమైన అభివృద్ధికి వేదికగా ఈ చర్చాగోష్ఠి ఉపకరించింది.

# తెలుగు దేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవం



కాప్రా, మేజర్ న్యూస్.. తెలుగు దేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు టీ జి కె మూర్తి గారి అధ్యక్షతన శుక్రవారం ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ చౌరస్త దగ్గర నందమురి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు రాష్ట్ర ఎస్ సి సెల్ సెక్రటరీ శ్రీరాములు తెలంగాణ తెలుగు దేశం పార్టీ మల్కజ్ గిరీ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి రాంచందర్ గౌడ్ సీనియర్ నాయకులు బిక్షపతి , ఉపేందర్, వరదరాజు, నాగేశ్వరావు, వెంకటేష్, రమేష్, హరి, శ్రీనివాస్, నందం గౌడ్, కృష్ణ, సత్యం, నవీన్, కృష్ణారావు, తిరుపతి రావు, రాజు ,వెంకటేశ్వరరావు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జొమాటోతో తమ ఏకీకరణను విస్తరించిన సింప్ల్

## అందుబాటులోకి జొమాటో గోల్డ్, ఇంటర్‌సిటీ లెజెండ్స్, జొమాటో ఎవరీ డే తో తమ 1-ట్యాప్ చెక్అవుట్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశపు అగ్రగామి చెక్అవుట్ నెట్వర్క్, సింప్ల్ తన 1-ట్యాప్ చెక్అవుట్ను జొమాటో గోల్డ్, ఇంటర్‌సిటీ లెజెండ్స్, జొమాటో ఎవ్రీడేతో ఏకీకృతం చేయడానికి ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ ప్లాట్‌ఫారమ్ జొమాటోతో తన భాగస్వామ్యాన్ని విస్తరించనున్నట్లు ప్రకటించింది. కన్వర్షన్‌లను మెరుగు పరుచుకుంటూ, ప్లాట్‌ఫారమ్‌లోని ఇతర ప్రాంతాలలో వినియోగదారుని నిలువుదల చేయడమే కాకుండా సగటు ఆర్డర్ విలువను పెంచుతూ దేశవ్యాప్తంగా మిలియన్ల మంది కస్టమర్‌లకు సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి ఇది ఉద్దేశించబడింది.

ఈ విస్తరణ , కస్టమర్‌ల కోసం సౌకర్యవంతంగా, మెరుగైన ఆహారాన్ని అందించడమనే జొమాటో యొక్క విశాల దృక్పథానికి అనుగుణంగా వుంది. ఈ అనుసంధానాల ద్వారా, మిలియన్ల కొద్దీ కొత్త, ఇప్పటికే ఉన్న కస్టమర్‌లు జొమాటో లో సింప్ల్ యొక్క 1-ట్యాప్ చెక్అవుట్‌ని అనేక అవసరాలను తీర్చడానికి ఉపయోగించాలని భావిస్తున్నారు, తద్వారా రెండు కంపెనీలకు సేవ చేయదగిన వినియోగదారు వేదిక విస్తరించబడుతుంది. 2017 నుండి ఆరేళ్లలో జొమాటో లో సింప్ల్ 100 మిలియన్ల చెక్అవుట్‌లను అధిగమించినందున ఇది ప్రాముఖ్యతను సంతరించుకుంది, చెక్అవుట్ దశలో సౌలభ్యం కోసం బలమైన వినియోగదారు ప్రాధాన్యతను సూచిస్తుంది. సింప్ల్ యొక్క 1-ట్యాప్ చెక్అవుట్‌తో ఆన్‌లైన్‌లో సౌలభ్యాన్ని కోరుకునే కస్టమర్ల సంఖ్య పెరుగుతున్నందున, రెండు కంపెనీలు రాబోయే రెండేళ్లలో తమ కస్టమర్ బేస్‌ను గణనీయంగా పెంచుకోవాలని భావిస్తున్నాయి.



సోమాజిగూడ డివిజన్ లోని అమీర్పేట్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మొహమ్మద్ చాంద్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న సోమాజిగూడ డివిజన్ ప్రెసిడెంట్ నారికేళ నరేష్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కుమార్, దినేష్ , సుభాష్ , పరమేష్ తదితరులు పాల్గొన్నారు. సోమాజిగూడ/మేజర్ న్యూస్:

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్తుకు అంతరాయం

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :విద్యుత్ పనులు, మరమ్మతుల దృశ్య నేడు పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని హయత్ నగర్ ఏఈ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు 33/11 మదర్ డెయిరీ నుండి వెలువడే 11 విజయనగర్ కాలనీ ఫీడర్ పరిధిలోని విజయనగర్ కాలనీ, ప్రగతి నగర్, బృందావన్ కాలనీ, వీరబద్రనగర్ మరియు పరిసర ప్రాంతాలని పేర్కొన్నారు. వినియోగదారులందరూ సహకరించాలనీ ఏఈ కోరారు.

# మండల వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం నాడు క్రైస్తవ సోదరులు చర్చిలలో గుడ్ ఫ్రైడే ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన రాయికోడ్ మెథడిస్ట్ చర్చిలో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఘనంగా నిర్వహించారు రాయికోడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య పాల్గొన్ని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ జీసస్ మహా త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే మానవాళికి పట్ల ప్రేమ నిస్సహాయుల పట్ల కరుణ శత్రుల పట్ల క్షమా ఆకాశమంతటి సహనం ఇది జీసస్ జీవితం మనవాళ్ళకి ఇచ్చిన సందేశం అని అన్నారు అదేవిధంగా ఏసుక్రీస్తుకు సిలువ వేసిన ఈ రోజును గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటారు. ఏసు సిలువ మరణాన్ని గుర్తు చేసుకుంటూ క్రైస్తవులు ఈ రోజును శోకంతో గడుపుతారు. చర్చిలలో సమావేశమవుతారు. చాలా మంది నల్లని బట్టలు ధరించి, ప్రభువు త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రార్థనలు చేస్తారు. గుడ్ ఫ్రైడే ఒక విషాద దినం కాబట్టి చర్చిలో ఈరోజు బెల్స్ మోగించరు. ఈ ఘంటల శబ్దం ప్రార్థనకు కూడా అంతరాయం కలిగిస్తుంది. ఘంటల నిశ్శబ్దం ఏసు త్యాగాన్ని గుర్తు చేస్తుంది ఈయొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఎసయ్య ,పాస్టర్ జార్జి అబ్రహం, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం పురపాలక సంఘంలో ముమ్మరంగా వాహన తనిఖీలు



జిన్నారం మేజర్ న్యూస్:పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు.ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బు, మద్యం ఇతరత్రా తరలించే వారిపై నిఘాను పెంచారు. ముఖ్యంగా ప్రధాన రహదారిలో చెక్పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి బొల్లారం సిఐ గంగాధర్ ఆధ్వర్యంలో సిబ్బంది ముమ్మారంగా వాహన తనిఖీలు నిర్వహించారు. రహదారిపై వెళ్తున్న వాహనదారులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి పత్రాలను పరిశీలించారు. ద్విచక్ర వాహనాలు, బండి పత్రాలు లేకుంటే రోడ్డుపైకి వస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. కార్లు, జీపులు ఆటోలు, డీసీఎంలు, ద్విచక్ర వాహనాలను ఈ సందర్భంగా తనిఖీలు చేశారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎన్నికలవేళ ప్రత్యేక నిఘా నిర్వహిస్తున్నట్లు సిఐ గంగాధర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు, ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొబైల్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని హనుమంతరావుపేట్ గ్రామంలో నష్ల మెట్ గ్రామానికి చెందిన పందికొండ భూపాల్ మొబైల్ షాప్ పెట్టడం జరిగింది ఆ షాప్ ప్రారంభోత్సవంలో శుక్రవారం పాల్గొని ప్రారంభించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి కి శాలువా పూలదండతో సత్కరించిన భూపాల్ ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి కబడ్డీ సబ్ జూనియర్ పోటీలకు క్రీడాకారిణి వైష్ణవి ఎంపికైంది



సంగారెడ్డి మేజర్ న్యూస్ ; జాతీయస్థాయి కబడ్డీ సబ్ జూనియర్ పోటీలకు సంగారెడ్డి జిల్లా కొల్లూరు కు చెందిన కబడ్డీ క్రీడాకారిణి వైష్ణవి ఎంపికైంది.ఫిబ్రవరి 16 నుండి 19 వరకు సూర్యాపేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు రాష్ట్ర జట్టుకు ఎంపికైంది. ఏప్రిల్ 1 నుండి 4 వరకు బీహార్ లో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననుంది. జాతీయస్థాయికి ఎంపికైన వైష్ణవిని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్, సి ఐ మహేందర్ రెడ్డి మరియు భారత కబడ్డీ టీం కోచ్ శ్రీనివాస్ రెడ్డి పలువురు అభినందించారు . అలాగే జిల్లా కాబట్టి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి అనంతరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాహాయం అందించిన బొల్లారం పురపాలక సంఘం సిబ్బంది



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం పరిధిలో బీసీ కాలనీలో నివసిస్తున్న నిజామాబాద్ జిల్లాకు చెందిన రవి(40 )వ్యక్తి మరణించడం జరిగింది. మృతునికి ఒక అక్క వుంది అమె కూడా వయసు అయిపోయి ఏమి చేయలేని పరిస్థితి లో కాలనీ వారు పోలీస్ వారికి తెలియచేయడం తో మున్సిపల్ కమిషనర్ కి పోలీస్ సిబ్బందికి విషయాన్ని తెలియజేయడం తో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యం లో శానిటేషన్ సిబ్బంది సహాయం తో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్, శాడిటేషన్ సిబ్బంది ,ఏ ఎం ఎం విజయ లక్ష్మి ,కాలనీ వాసులు సత్యనారాయణ,శ్రీను,పాల్గొన్నారు.

# నిజాయితీగా సంపాదనలో కొంత సమాజ సేవ సేవ చేయాలి




పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; పాశంమైలారం పారిశ్రామిక వాడ బి.పి.యల్ చౌరస్తాలో శుక్రవారం సామాజిక కార్యకర్త బాపూ వెంకన్న చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభం చేసారు.స్మైలీఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో నవీన్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాపు వెంకన్న మాట్లాడుతూయువత తాము సంపాదించిన సంపాదనలో కొంత సామాజిక సేవకు ఉపయోగించాలని సూచించారు.మండుటెండల్లో జనసంచారం ఉన్న ప్రాంతం లో చలివేంద్రం ఏర్పాటు చేయడం బాటసారులకు ప్రజలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని బాపూ వెంకన్న అన్నారు.నవీన్ టీం ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సదానందం,దీక్షీత్, లక్ష్మణ్, పాండు,రాము,రాంచెంద్రారెడ్డి, మల్లిఖార్జున్, నరేందర్ భవానీ,యాదుల్ ,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల... విస్తృత స్థాయి సమావేశం

మొదటిపేజీ తరువాయి...



?బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు 100 చెప్పొచ్చు. బీజేపీ అమలు చేసిన ఒక్క సంక్షేమ పథకం చెప్పండి.?కనీసం 10 పార్లమెంట్ స్థానాలు మనం గెలిస్తే రాష్ట్రంలో పరిస్థితులు మారుతాయి.పార్లమెంట్ ఎన్నికల్ తరవాత బండ్లు ఓడలు.. ఓడలు బండ్లు అవుతాయి.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్క హామీని అమలు చేయడం లేదు. ?రైతుబంధు ముట్టుకుని.. 3 ఎకరాలకే గుండు సున్న పెట్టారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు దిమ్మ తిరిగేలా ఓట్లు వేసి బీఆర్ఎస్ ను గెలిపించుకోవాలి.?మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే సంక్షేమ పథకాల మీద ఆశలు వదులుకోవాల్సిందే. ?కార్యకర్తలు తమ గ్రామాల్లో రచ్చబండ వద్ద కూర్చొని కేసీఆర్ ప్రభుత్వంలో జరిగన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి, కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాల గురించి చర్చించాలి, ప్రజలకు వివరించాలి.?సురేష్ షట్కర్ 5సంవత్సరాలు, బీబీ పాటిల్ 10సంవత్సరాలు ఎంపీగా పదవి అనుభవించారు. ఈ ఇద్దరు తమ పదవి కాలంలో ఏం పనులు చేశారో.. ఏం పథకాలు తెచ్చారో చెప్పి ఓట్లు అడగాలి.?సురేష్ షట్కర్, బీబీ పాటిల్ ప్రజలను మోసం చేశారు.ఎన్నిసార్లు రైల్వే లైన్ గురించి చెప్పినా కనీస స్పందన లేదు.కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని అంతర్జాతీయ సంస్థలు గుర్తించాయి.గాలి అనిల్ కుమార్ గాలిలో చెత్త కొట్టుకుపోవాలి. ?కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గాలి అనిల్ కుమార్ గారిని గెలిపించాలి.అనిల్ కుమార్ ని గెలిపిస్తే ఈ ప్రాంతానికి రైల్వే లైన్ తీసుకొస్తాం అన్నారు..

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి.బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎంపీపీ లు , వైస్ ఎంపీపీలు,సర్పంచులు , ఎంపీటీసీలు, బీఆర్ఎస్

# శ్రీతునికి నల్ల పోచమ్మ అమ్మవారికి ఘనంగా అగ్నిగుండాలు బోనాలు

**భారీగా తరలివచ్చిన భక్తజనం**

**జనసంద్రంగా మారిన అమ్మవారి పరిసర ప్రాంగణం**

**ఆకట్టుకున్న అగ్నిగుండాలు బోనాలు**

కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి,శుక్రవారం జాతర ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు అలయం వద్ద అగ్నిగుండాలు తొక్కుట కార్యక్రమం నిర్వహించగా వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు అగ్ని గుండాలు తొక్కరు అనంతరం తునికి గ్రామం నుండి అందంగా అలంకరించిన బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చిమహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. ఉదయం ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన అభిషేకాలు చేసి అమ్మవారిని అందంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ ముక్కులను చెల్లించుకున్నారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు జిల్లాతో పాటు ఆయా జంట నగరాల నుంచి వచ్చిన మహిళ భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు అందంగా ముస్తాబు చేసిన బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు వాయిద్యాలతో శివసత్తుల పూలకాలతో ఊరేగింపుగా వచ్చి ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు . భక్తుల సౌకర్యార్థం ఈవో మోహన్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఈవో మోహన్ రెడ్డి, ఆలయ నూతన ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు, మాజీ డైరెక్టర్లు ,గ్రామ పెద్దలు గ్రామ పెద్దలు యువకులు భారీగా తరలివచ్చిన భక్తజనం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

**-బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదు**

**-సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పూజల హరికృష్ణ**



సిద్ధిపేట రూరల్,మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం లోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పూజల హరికృష్ణ అన్నారు. హైదరాబాదులోని గాంధీభవన్ లో సిద్దిపేట రూరల్ మండలం లోని బుస్సాపూర్ మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి, తోర్నాల మాజీ సర్పంచ్ దేవయ్య, రాంపూర్ కు చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొండూరు రాజు, బుస్సాపూర్ ఉపసర్పంచ్ భగవాన్ రెడ్డి, మల్లయ్య తదితరులు ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తోనే పట్టణాలు,గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం దొరల చేతుల్లో సర్వనాశనం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం అంజిరెడ్డి, మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పర్యవేక్షణ శూన్యం

**తాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న అస్నాద్ మహమ్మద్ పల్లి**



టేక్మాల్. సూర్య మేజర్ న్యూస్ .మండల పరిధిలోని అస్నాద్ మహమ్మద్ పల్లి గ్రామంలో త్రాగునీటి కొరత చాలా ఇబ్బందిగా మారింది కనీస నిత్యవసరాల కూడా సరిపోవట్లేదు చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ బోల దగ్గరికి వెళ్దామంటే రైతులు మా పంట పొలాలు నీళ్లు సరిగ్గా అందడం లేదు మీరు తీసుకెళ్తే ఎలా అని రానివ్వడం లేదు గ్రామంలో ఉన్న నీటి సమస్యను గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి స్పెషల్ అధికారులు కనీస పర్యవేక్షణ త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్యను వెంటనే తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు

# అట్టహాసంగా ఆధ్యా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: విద్యార్థులు విద్యతో సమాంతరంగా అన్ని రంగాల్లో రాణించాలని సిద్దిపేట అర్బన్ మండలం ఎంఈఓ యాదవ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అద్య పాఠశాల రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆధ్యా పాఠశాల యాజమాన్యం మాధవిలత రవీందర్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా అనుపమ, సౌజన్య లు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్క తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారి యోగ క్షేమాలతో పాటు వారి మానసిక పరిస్థితిపై కూడా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని అన్నారు. సంస్కృతి, సంప్రదాయాలకు పిల్లలను అలవాటు చేయాలన్నారు. చిన్నారులు విద్య పట్ల భయం లేకుండా విద్యను ఇష్టపడి అభ్యసనం చేసే పరిజ్ఞానాన్ని ఉపాధ్యాయులు కల్పించాలని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమకు నచ్చిన రంగాల్లో రాణించాలి




మద్దూర్/మేజర్ న్యూస్ : విద్యార్థులు తమకు నచ్చిన రంగాల్లో రాణించేందుకు పాఠశాల స్థాయి నుంచే కృషి చేయాలని మద్దూర్ ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ అన్నారు. మండలంలోని లద్నూర్ గ్రామంలో గురువారం రాత్రి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ అధ్యక్షతనంగా నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంట్లో ఉన్నత చదువులు చదివిన వారు ఉండటం గొప్ప విషయం అన్నారు. విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులను పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను ఆయన అభినందించారు. అంతకుముందు విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ప్రదర్శించి నృత్యాలు నాటికలు అతిథులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరసింహారెడ్డి ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, తాజా మాజీ సర్పంచ్ జేడీ కంటి సుదర్శన్, పాఠశాల ఎస్ ఎం సి చైర్మన్ శారద, మాజీ చైర్మన్ అన్నోజు భాస్కర్ చారి, విద్యావేత్త రామ్మూర్తి ఉపాధ్యాయులు హరి ప్రసాద్, విష్ణుమూర్తి, ఉపేందర్, గ్రామ యువకులు సోగాల మనోజ్ కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: ప్రేమ విఫలమై చెట్టుకు ఉరి వేసుకొని యువకుడు మృతి చెందిన సంఘటన సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక గ్రామంలో చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చింతమనుక గ్రామానికి చెందిన రంగు సిద్దార్థ (17) చదువు మధ్యలో ఆపివేసి గ్రామంలో చిన్నాచితక పనులు చేసుకుంటూ ఉండేవాడు. కాగా గురువారం రాత్రి సమయంలో స్నేహితుడి పెళ్లి భారత్ కు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన అతను ఎంతసేపటికి తిరిగి రాలేదు. కాగా అర్ధరాత్రి సమయంలో పంట పొలాలలకు కరెంటు పెట్టేందుకు వెళ్లిన రైతులకు దమ్మ చెరువు సమీపంలో సిద్దార్థ తన వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఉండడాన్ని గమనించిన రైతులు అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి మరణం పై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడంతో శుక్రవారం ఉదయం గ్రామానికి చేరుకున్న రూరల్ పోలీసులు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో ఎంక్వయిరీ చేసి ప్రేమ విఫలమై చనిపోయినట్లుగా నిర్ధారణ చేశారు. మృతుడి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# రోడ్డు మరమ్మతు పనులు పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్





నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలో ప్రధాన రహదారులపై అక్కడక్కడ గుంతలు ఏర్పడ్డాయి దీంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశానుసారం మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ శుక్రవారం రోడ్ల మరమ్మతు పనులకు మున్సిపల్ శానిటేషన్ అధికారి శ్రీనివాస్ తో కలిసి వాటి మరమ్మత్తు పనులను పరిశీలించి దగ్గర్ ఉండి గుంతలను పూడ్చి వేయించారు దీంతో పలువురు వాహనదారులు వైస్ చైర్మన్ దారం శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్వాన్ సీనియర్ నేత- మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్,జియాగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్,కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నేత ఐందాల మిత్ర కృష్ణ శుక్రవారం గాంధీ భవన్‌లో ఏ.ఐ.సి.సి.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ దీపా దాస్ మున్షీ సమక్షంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దీసాదాస్ మున్షీ ప్రత్యేకంగా మిత్ర కృష్ణ మెడలో కాంగ్రెస్ పార్టీ కండువానుకల్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. అనంతరం మిత్ర కృష్ణ మాట్లాడుతూ తనకు కాంగ్రెస్ పార్టీలో కొన్ని దశాబ్దాలుగా విడదీయరాని అనుబంధం ఉందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన విషయంలో పాల్గొనడం, రాష్ట్రంలో బి.ఆర్.ఎస్. పార్టీ అధికారంలోకి రావడంవల్లనే, తాను అప్పట్లో టి.ఆర్.ఎస్. పార్టీలో చేరడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. గతంలో తనకు కాంగ్రెస్ పార్టీ ఏకంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ పదవిని ఇచ్చిందని, అందుకే తాను తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, కార్వాన్ నియోజకవర్గం ప్రజలకు ప్రత్యేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకంతోపాటు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదల చెంతకు తీసుకువచ్చేందుకు తనవంతుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. తనను తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి తీసుకున్నందుకు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగారికి,పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జీ దీపా దాస్ మున్షీ,ఏ.ఐ.సి.సి. కార్యదర్శి మన్సూర్ ఖాన్,అంబర్‌పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి రోహిణ్‌రెడ్డిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మిత్ర కృష్ణ తెలిపారు.

## పాత ద్విచక్రవాహనాల విడి భాగాలను వేర్వేరుచేసి అమ్ముతున్న ఓ నిందితుడిని అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ -ఈస్ట్ జోన్ టీమ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అక్రమంగా డబ్బులు సంపాదించేందుకు ఓ నిందితుడు ఏకంగా పాత ద్విచక్రవాహనాల విడి భాగాలను మార్చి, ఇంజన్ ఛాసీస్ నెంబర్లను ఏన్‌గ్రేవింగ్‌చేసి, ద్విచక్రవాహనాలను అమ్ముతున్న ఓ నిందితుడిని కమీషనర్స్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,ఈస్ట్ జోన్ టీమ్,అబిడ్స్ పోలీసులు సంయుక్తంగాకల్సి పట్టుకుని,అతనివద్దనుంచి సుమారు 3లక్షల విలువైన వాహనాల విడి భాగాలను స్వాధీనం చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఈకేసుకు సంబంధించి టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ తెలిపిన వివరాల ప్రకారం.....కింగ్‌కోఠిలోని శేర్‌గేట్ ప్రాంతానికి చెందిన మహ్మద్ అక్బరుద్దీన్ (34) వృత్యిరీత్యా లైట్ మెషీన్ పనిచేస్తుంటాడు. ఇతను సెకండ్ హ్యాండ్ టూ వీలర్ వ్యాపారం నిర్వహిస్తుంటాడు. అధిక సంపాదకోసం ఏకంగా లైట్ మెషీన్ పనిని వదిలిపెట్టి,పాత ద్విచక్రవాహనాలను స్క్రాప్ వ్యాపారులనుంచి తక్కువ ధరకు కొనుగోలు చేయడం,వాటిని ఏన్‌గ్రేవ్‌చేసి,ఇంజన్ ఛాసీస్ నెంబర్లను తీసుకుని,నకిలీ రిజిస్ట్రేషన్ నెంబర్ నెంబర్ ప్లేట్ డాక్యుమెంట్‌ను సృష్టించి,అల్ఫా నుమేరియల్ బిట్స్ డై ద్వారా అధిక ధ రకు అమ్ముతున్న విషయాన్ని తమ పోలీసులకు తగిన సమాచారం అందించడంతో, ఈస్ట్ జోన్ టీమ్,అబిడ్స్ పోలీసుల సహకారం తీసుకుని,దాడులు నిర్వహించి, నిందితుడిని అదుపులోకి తీసుకుని అతనివద్ద సుమారు 3లక్షల విలువైన ద్విచక్రవాహనాల విడిభాగాలను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. రాశ్మి పెరుమల్



తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు,ఇన్‌స్పెక్టర్ ఏ. నాగార్జున, ఎస్.ఐ.లు ఎస్. కరుణాకర్‌రెడ్డి,కవీఉద్దీన్,పి. నాగరాజ్ టీమ్‌తోపాటు అబిడ్స్ పోలీసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం కాపాడేందుకు కలిసి పని చేస్తాం : లతాప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 29) : ప్రభుత్వ స్థలం కాపాడడానికి ప్రయత్నిస్తుంటే పరువు నష్ట దావా వేస్తామని బెదిరిస్తే భయపడేవారు ఎవరూ లేరని 17 వ వార్డు కార్పొరేటర్ ప్రతినిధి లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. బీజేఎంసీ నూతన కార్యాలయం పక్కన ఉన్న స్థలం ప్రభుత్వ స్థలం కాదని, సొంత పట్టా భూమి అని జగదీశ్వర్‌గౌడ్‌కు సంబంధించిన స్థలమని చెప్పడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాన్ని కాపాడే వరకు వదిలే ప్రసక్తే లేదని 16 మంది కార్పొరేటర్లు వెల్లడించారు. తమకు సంబంధించిన 16 మంది కార్పొరేటర్లంద రం కలిసి బుధవారం నూతనంగా నిర్మిస్తున్న బీజేఎంసీ కార్యాలయాన్ని సందర్శించామని తెలిపారు. అందులో భాగంగా నూతన భవన నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి 2 ఎకరాల 7 గుంటలు స్థలాన్ని బీజేఎంసీ అధికారులకు అప్పగించారు. కార్యాలయ నిర్మాణానికి ఒక ఎకరం స్థలంలో నిర్మించగా మిగతా స్థలంలో కొద్ది భాగం పార్కింగ్‌కు కేటాయించారన్నారు. మిగతా స్థలంలో మాజీ మేయర్ ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వ స్థలాన్ని ధారదత్తం చేశారని స్థానికుల ద్వారా తెలుసుకొని, ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలుపగా వారు హద్దులను ఏర్పాటు చేశారన్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ స్థలాన్ని ఖాళీ చేయాలని చూసిన జగదీశ్వర్‌గౌడ్ అనే వ్యక్తి ఇది ప్రభుత్వ స్థలమని ఎలా అంటారని, 16 మంది కార్పొరేటర్లపైన పరువు నష్టం దావా వేస్తామని బెదిరిస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ స్థలంను కాపాడటం తాము చేసిన తప్పా అని ప్రేమ్‌గౌడ్ ప్రశ్నించారు. సోమవారం లోగా ప్రభుత్వ స్థలాన్ని అధికారులు కాపాడలేకపోతే తమకు సంబంధించిన 16 మంది కార్పొరేటర్లు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు తలారి చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, ప్రశాంత్ నాయక్, బుర్ర బూపాల్‌గౌడ్, ముద్దం రాము, అస్లాంబిన్, నాయకులు గోపాల్ ముదిరాజ్, సయ్యద్ ఖాజా, రాజిరెడ్డి, నాగుల నరేందర్, సంగారెడ్డి, షాపురం టింకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రారెడ్డినగర్ కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు చేపట్టాలి

### మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ షా నవాజ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 29) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పో రేసన్ 11 వ వార్డు పరిధి లోని ఇంద్రారెడ్డినగర్ కాలనీ లో డ్రైనేజీ, సీసీ రోడ్డు పను లను చేపట్టాలని కమి షనర్‌ను మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ షా నవాజ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. కార్పొరేషన్ పరిధి లోని ఇంద్రారెడ్డినగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ సీసీ రోడ్లు లేక స్థానిక ప్రజలు నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న కార్పొరేటర్ నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్నా ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం వల్ల ఇక్కడ నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా ఎక్కడ చూసినా రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుందని తెలిపారు. దీంతో పాటు రంజాన్ పండుగ సమీపిస్తుండటంతో ఈ రోడ్డు మార్గం నుంచే ఈద్గాకు ముస్లిం సోదరులు వెళ్తున్నారన్నారు. కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి ఇంద్రారెడ్డినగర్ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇఫ్తార్ పార్టీ : పద్మారావు గౌడ్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ లో సుల్తాన్ నగర్ మొహమ్మదియా మస్జీద్ నందు డివిజన్ జనరల్ సెక్రటరీ షరీఫ్ , షైక్ జావీద్ ఆధ్వర్యంలో లో రంజాన్ పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్, మాజీ హోంమంత్రి మహమ్మద్ అలీ పాల్గొన్నారు. ఈ ఇఫ్తార్ పార్టీలో హైదరాబాద్ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపినాథ్ మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నమాజ్ - ఈ జుమ్మ కార్యక్రమంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః రంజాన్ మాసం ఉపవాసాల్లో భాగంగా శుక్రవారం గోల్కొండలోని మజీద్ -ఈ అశ్రఫీ జామీయా మసీద్‌లో నిర్వహించిన నమాజ్ ఈ జుమ్మా కార్యక్రమంలో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ పాల్గొని ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,మజ్లీస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు ప్రాణత్యాగం ద్వారా పాపమునకు విడుదల

### -నూతన అపొస్తులిక చర్చీ ప్రీస్టులు సిమోన్, నర్సింలు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 29) ః యేస్రుకీస్తు శరీరము ఒక్కరియే అర్పింపబడుట చేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధ పర్చబడియున్నామని దామరిగిద్ద నూతన అపోస్తులిక ప్రిస్ట్ బోడ సిమోన్ తెలిపారు. గ్రామంలోని నూతన అపోస్తులిక చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మంచి శుక్రవారం యొక్క విశిష్టతను వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంచి శుక్రవారం అంటే పాపము అనే ధాస్యం నుడి విడుదల ఇచ్చాడని తెలిపారు. యేసుక్రీస్తు అన్యాయపు తీర్పునొంది సిలువ మీద ప్రాణత్యాగం చేయడం ద్వారా ప్రపంచ మానవాళికి మోక్షం లభించిందన్నారు. ఎవరైనా పాపం పోవాలని ఎడ్ల యొక్కయు, మేకల యొక్క రక్తము పాపములను తీసివేయుట అసాధ్యమన్నారు. ఏ పాపం లేకుండా పుట్టిన యేసుక్రీస్తును స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో డికన్లు బోడ సామెల్, బోడ పవన్‌కుమార్, బోడ రవి, సంఘ యువకులు డప్పు రాజు, డప్పు మహేందర్, బోడ ప్రకాష్, బోడ ప్రసాద్, కె.నరేందర్, బోడ జగన్, బోడ నవీన్, టి.ప్రసాద్, టి.మోయబ్, బోడ యేసేపు, బోడ సునీల్, బోడ మనోహర్, బోడ సాయికుమార్, బోడ ప్రభాస్, సంఘస్థులు తదితరులు ఉన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 29) ః విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల జోన్ కార్యదర్శి బి.అరుణ్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల జోన్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా విద్యారంగ సమస్యలు ఉన్నాయని, వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వం కాలయాపన చేసిన విధంగా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయకుండా మాటల వరకే పరిమితం అయ్యిందన్నారు. స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులను కాలేజీ యాజమాన్యాలు తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. కావున వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఇవి మోడీ ఎన్నికలు కావు..దేశ ప్రజల ఎన్నికలు

- మోడీ చొరవతోనే గ్రామాల అభివృద్ధి - చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి







హైదరాబాద్ మేజర్ న్యూస్: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఓటు వేసి మూడోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రి చేద్దామని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి ప్రజా ఆశీర్వాద యాత్ర శుక్రవారం పరిగి, రంగాపూర్ మండలాల్లోని పలు గ్రామాలలో కొనసాగింది. ఈ యాత్ర అనేక ప్రాంతాల మీదుగా పరిగి, రంగాపూర్ మండలాల్లోకి ప్రవేశించింది. వివేకానంద విగ్రహం పరిగి మండలం నుంచి ప్రారంభమై, కొడంగల్ సర్కిల్ మీదిగా కొనసాగింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...కేసీఆర్ పాలనపై ప్రజలు విశ్వాసం కోల్పోయిన కారణంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. రానున్న కాలంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసేది ఏమీ లేదని పేర్కొన్నారు. దేశ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి 400 సీట్లు రావడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చునులో విఫలమవుతున్నారని మండిపడ్డారు. దేశ అభివృద్ధి పథంలో మరింత దూసుకెళ్లాలంటే నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానిగా ఎన్నుకోవాలని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను బొంద పెట్టాలని అన్నారు. బీజేపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మనకు ఉచిత బియ్యం ఇచ్చేది మోదీ, రైతులకు ఎరువులు ఇచ్చేది కూడా మోదీ కాబట్టి దేశంలో రైతులు మోది వల్లనే సంతోషంగా ఉన్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరివయ్యారని అన్నారు. ఇతర పార్టీల నుండి అరువు తెచ్చుకుని నిలబెట్టుకుంటున్నారని ఎద్దేవ చేశారు. మోడీని చూసి ఓటేయండి నాకు కాదు నాకు ఓటేస్తే మోడీకి వేసినట్టే అని ప్రజలు చెప్పుకుంటూ ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రజ యాత్రలో నాకు కడుపు నిండినంత సంతోశంగా ఉందన్నారు నేను ఎప్పుడు ప్రజలోన్నే ఉంటానన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కుటుంబ పాలనలే కొనసాగుతున్నాయని ఆరోపించారు.

ఇవి మోదీ ఎన్నికలు కావు..దేశ ప్రజల ఎన్నికలు..

వచ్చే పార్లమెంట్ ఎన్నికలు తెలంగాణకు సంబంధించినవి కావు..దేశానికి సంబంధించిన ఎన్నికలని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజలంతా నరేంద్రమోదీని ఆశీర్వదించాలని కోరారు. మన పిల్లల కోసం,దేశం కోసం,దేశ భవిష్యత్తు కోసం మోదీని ఎన్నుకోవాలని సూచించారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపిస్తున్నారు. దేశాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న నరేంద్ర మోదీ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి మళ్లీ ప్రధాన మంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నారని, ఆయ్ష్మాన్ భారత్, పీఎం కిసాన్ పథకం,పేదలకు ఇంటి నిర్మాణంతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న విషయాన్ని విజయ సంకల్ప యాత్రలో ఆయన ప్రజలకు వివరిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ 17 స్థానాల్లో విజయ ఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణతో పాటు దేశమంతా మోదీయే మరోసారి ప్రధాన మంత్రిగా కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. మోదీ తెలంగాణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. మరో వైపు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపైన తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడుగుతారని నిలదీశారు.

## సొల్యూషన్స్3 ఎక్స్ అనుకూలమైన స్టడీ ని అందించడానికి సిపిసి పరీక్షలో స్టెల్లార్ స్కోర్ ఎంతగానో ఉపయోగపడుతుంది

హైదరాబాద్ మేజర్ న్యూస్: సంప్రదాయ విద్య నుండి డైనమిక్ హెల్త్‌కేర్ రంగానికి మారడం చాలా మంది గ్రాడ్యుయేట్ లకు, ముఖ్యంగా వైద్యరంగం లో గణనీయమైన సవాలుగా ఉంది. నైపుణ్యం కలిగిన వైద్య కోడర్‌ల కోసం డిమాండ్ ఎక్కువగా ఉంది, అయినప్పటికీ ప్రస్తుత శిక్షణ ల్యాండ్‌స్కేప్ తరచుగా తక్కువగా ఉంటుంది, సరిపోని నైపుణ్యాలు విచ్ఛిన్నమైన జ్ఞానాన్ని అందిస్తోంది. సొల్యూషన్స్3ఎక్స్ ఏ ఇతర మాదిరిగా కాకుండా రెండు నెలల మెడికల్ కోడింగ్ ప్రోగ్రామ్‌ను అందిస్తుంది. కేవలం పాఠ్య పుస్తక సిద్ధాంతంపై ఆధారపడే బదులు, సొల్యూషన్స్ 3ఎక్స్ ప్రయోగశాల అనుభవం ఇంటరాక్టివ్ లెర్నింగ్‌కు ప్రాధాన్యతనిస్తుంది.విద్యార్థులు పరిశ్రమ నిపుణుల నుండి మార్గదర్శకత్వం పొందుతూ వాస్తవ ప్రపంచ దృశ్యాలను పరిష్కరిస్తూ అనుకరణ ఆరోగ్య సంరక్షణ సెట్టింగ్‌లలోకి ప్రవేశిస్తారు. అనుభవజ్ఞులైన ఆరోగ్య సంరక్షణ నిపుణులచే సూక్ష్మంగా రూపొందించబడిన, పాఠ్యాంశాలు గ్రాడ్యుయేట్‌లు ధృవీకరణ పొందడమే కాకుండా వారి కెరీర్‌లో రాణించడానికి పూర్తిగా ప్రోత్సాహని అందిస్తుంది. 2022లో సమీవుల్లా మహ్మద్ ముత్తుకుమరన్ గాంధీ, తెలంగాణాలోని హైదరాబాద్‌లో స్థాపించిన సొల్యూషన్స్ 3ఎక్స్, యుఎస్ హెల్త్‌కేర్ సెక్టార్‌లో విశ్వసనీయ శిక్షణ భాగస్వామిగా మారింది. ఆరోగ్య సంరక్షణ శిక్షణలో ప్రత్యేకత, ఇది అమెరికన్ అకాడమీ ఆఫ్ ప్రొఫెషనల్ కోడర్స్, అమెరికన్ హెల్త్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రెండింటితో అనుబంధించబడిన ఏకైక శిక్షణా సంస్థ. కేవలం రెండు సంవత్సరాలలో, సొల్యూషన్స్ 3 ఎక్స్ యూ ఎస్ హెల్త్‌కేర్ శిక్షణలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థలలో ఒకటిగా మారింది. యూఎస్ భారతదేశంలోని వైద్యులు ఆసుపత్రుల కోసం ఆదాయ చక్ర సేవలను అందించే 10కి పైగా ప్రధాన సంస్థలతో స్థాపించబడిన భాగస్వా మ్యాలతో, సొల్యూషన్స్ 3 ఎక్స్ పరిశ్రమలో ఒక్కటి.సొల్యూషన్స్ 3ఎక్స్‌ని వేరుగా ఉంచేది దాని ప్రత్యేకమైన రిమోట్ శిక్షణ మోడల్, ఇది భారతదేశంలోని విద్యార్థులకు మాత్రమే కాకుండా యూఎస్ మధ్యప్రాచ్య దేశాలకు కూడా దాని పరిధిని విస్తరిస్తుంది. ఇటీవలి విజయగాథల్లో యూ ఎస్-ఆధారిత విద్యార్థి రిమోట్ శిక్షణ పొందిన తర్వాత సీపీసీ పరీక్షలో ఆకట్టుకునే 95% స్కోర్‌ను సాధించడం, ధృవీకరణ పొందిన రెండు వారాల్లో ప్రతిష్టాత్మకమైన ఉద్యోగాన్ని పొందడం. సొల్యూషన్స్ 3 ఎక్స్ భారతదేశం లోని అనేక కళాశాలలు విశ్వ విద్యాలయాలతో సహకరించింది, గత రెండేళ్లలో 15 ఎంఓయూ లపై సంతకం చేసింది, విద్యార్థుల కెరీర్‌లో పురోగతి ఉద్యోగ నియామకాలకు భరోసా ఇస్తుంది. ఇంటరాక్టివ్ లెర్నింగ్ గేమిఫికేషన్ వంటి వినూత్న అభ్యాస పద్ధతులను ఉపయోగించి, సొల్యూషన్స్3ఎక్స్ ఇటీవల 80 మంది విద్యార్థులు తమ సర్టిఫికేషన్ పరీక్షలను విజయవంతంగా క్లియర్ చేయడంలో సహాయపడింది. ఇంకా, ఉద్యోగ నియామక సహాయంతో పాటు అర్హులైన విద్యార్థులకు ఉచిత అధునాతన కోర్సులను అందించడం ద్వారా విద్య పట్ల వారి నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుంది.

## ఈవెంట్ ఇండస్ట్రీ వృత్తి నైపుణ్యంతో పని చేయాలి : ఈవెంట్ నీడ్జ్ ప్రారంభోత్సవంలో జయేష్ రంజన్



హైదరాబాద్ మేజర్ న్యూస్: ఈవెంట్ ఇండస్ట్రీ వృత్తి నైపుణ్యంతో పని చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఐటీ, ఐ సీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ తెలిపారు. ఈవెంట్ ప్లానింగ్ కోసం ఏర్పాటైన గేమ్ ఛేంజర్ ప్లాట్‌ఫారమ్ 'ఈవెంట్ నీడ్జ్'ను టీ హబ్ లో ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఇది కొంపల్లి డేటా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందినది. ఈ విప్లవాత్మక ఆన్‌లైన్ మార్కెట్ ప్లేస్ సమగ్ర సేకరణకర్తగా పని చేస్తుంది. ఇది రెంటల్స్, సేల్స్ వెండర్‌లతో వినియోగదారులను కనెక్ట్ చేస్తుంది. అన్ని రకాల సేవలు ఒకే పైకప్పు కింద ఉంటాయి. ఈ కార్యక్రమానికి టీ హబ్ సీవోవో అనీష్ ఆంథోనీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ జనరల్ ఎస్ గ్లోరీ స్వరూప, టీసీఈఐ అధ్యక్షుడు బలరాం బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ మెరుగైన ప్రణాళికతో మెరుగైన అమలుతో అంచనాలకు తగ్గట్టు శాస్త్రీయంగా అంచనా వేయాలన్నారు. ఈవెంట్ ఏదైనా నిర్దిష్ట బడ్జెట్‌తో కచ్చితంగా ప్లాన్ చేయగలగలన్నారు. నిర్దిష్ట బడ్జెట్‌లో ఈవెంట్ చేస్తామని ఏజెన్సీలు హామీ ఇవ్వగలగలన్నారు. ఈ ఇండస్ట్రీకి మెరుగైన సంస్థ, మెరుగైన వృత్తి నైపుణ్యం అవసరమన్నారు. టెక్నాలజీ సవాళ్లను అధిగమించగలదని చెప్పారు. ఈ ఇండస్ట్రీ వ్యవస్థీకృత విధానంలో గొప్ప మార్పును తీసుకురాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. టెక్నాలజీపై పట్టు పెంచుకోవడం టీసీఈఐ వంటి ఈవెంట్ ఇండస్ట్రీ అసోసియేషన్‌ల బాధ్యత అన్నారు. టెక్నాలజీకి ప్రాచుర్యం పెంచడం, అసోసియేషన్‌లోని ప్రతి సభ్యుడు అర్థం చేసుకోవడం, వర్తింపజేయడం అవసరమన్నారు. హైదరాబాద్ నుంచి ఇటువంటిది అభివృద్ధి చెందడంతో పాటు మరిన్ని నగరాలకు తీసుకెళ్తున్నందుకు సంతోషిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటుందన్నారు. క్రియాశీల వినియోగదారులుగా ఉంటామని చెప్పారు.ఈ సందర్భంగా ఈవెంట్ నీడ్జ్ - కొంపల్లి డేటా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్రాండ్ ఎండీ సీఈవో జ్యోత్స్న కొంపల్లి మాట్లాడుతూ ఈవెంట్ నీడ్జ్ అనేది ఈవెంట్ ప్రణాళిక, సర్వీసెస్, ప్రొడక్ట్స్ సహా ఈవెంట్ అవసరాల గమ్యస్థానంగా ఉంటుందన్నారు. అది కార్పొరేట్ సమావేశాలు కావచ్చు, వివాహ వేడుకలు కావచ్చు, సామాజిక కార్యక్రమాలు కావచ్చు, కమ్యూనిటీ సమావేశాలు కావచ్చు అది ఏదైనా సులభంగా చేయొచ్చన్నారు. హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరులో ఉన్న 4000 మంది విక్రేతలు, పది వేల మందిని ఆకట్టుకునే నెట్‌వర్క్‌తో, ఈ ప్లాట్‌ఫారమ్ 50 సేవా వర్గాలలో 30 రకాల ఈవెంట్‌లను అందిస్తుందని చెప్పారు.ఈవెంట్ నీడ్జ్‌లో విశ్వసనీయ విక్రేతల విస్తృత నెట్‌వర్క్‌ను వినియోగదారులు పొందుతారని తెలిపారు. క్యాటరర్ల నుంచి డెకరేటర్ల వరకు, ఆడియో విజువల్ పరికరాల అద్దెల నుంచి వేదిక బుకింగ్ వరకు ఈవెంట్ నీడ్జ్ సాటిలేని విశ్వసనీయత, నాణ్యతతో ఈవెంట్‌ను అమలు చేయడంలో ప్రతి అవసరాన్ని తీరుస్తుందని తెలిపారు. ఈవెంట్ నీడ్జ్ కస్టమర్ సెంట్రిక్ విధానంపై నడుస్తుందన్నారు.

## ఎంఎస్ ఎంఈలకు మెరుగైన ఫైనాన్స్ అవకాశాలు అందిస్తున్న ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రముఖ సప్లై చైన్ ఫైనాన్స్ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన వీఫిన్ సొల్యూషన్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకుంది. ఈ భాగస్వామ్యం ఎంఎస్ ఎంఈ ల వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు అనుగుణంగా సమగ్రమైన సప్లై చైన్ ఫైనాన్స్ సొల్యూషన్‌లను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ భాగస్వామ్యం ఉజ్జీవన్ ని వీఫిన్ ప్లాట్‌ఫారమ్‌ని ఉపయోగించుకునేలా చేస్తుంది, ఇది సప్లై చైన్ ఫైనాన్సింగ్ కోసం పూర్తి పరిష్కారాలను అందిస్తుంది. ఇది సరఫరాదారు మరియు విక్రేత ఆన్‌బోర్డింగ్, లోన్ ఆరిజినేషన్ సొల్యూషన్ ఉపయోగించి క్రెడిట్ అండర్‌రైటింగ్, లోన్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్ ద్వారా లావాదేవీ నిర్వహణ మరియు అపరాధ నిర్వహణ పరిష్కారం ద్వారా నిర్వహించబడే సేకరణలను కలిగి ఉంటుంది. అదనంగా, వీఫిన్ యొక్క రిపోర్టింగ్ బిజినెస్ ఇంటెలిజెన్స్ సొల్యూషన్ సప్లై చైన్ ఫైనాన్స్ ఆఫర్‌ల ప్రభావాన్ని మరింత మెరుగుపరచడానికి సమగ్ర విశ్లేషణ సామర్థ్యాలను అందిస్తుంది. సెక్టార్‌పై కమిటీ 2019 నివేదిక ప్రకారం ఈ రంగంలో మొత్తం క్రెడిట్ గ్యాప్ రూ. 20-25 లక్షల కోట్లు మరొక పరిశ్రమ నివేదిక ప్రకారం, భారతదేశంలోని 64 మిలియన్లకు పైగా ఎంఎస్ ఎంఈ లలో, కేవలం 14 శాతం మాత్రమే క్రెడిట్ యాక్సెస్‌ను కలిగి ఉన్నాయి. రాబోయే సంవత్సరాల్లో దేశంలోని ఎంఎస్ ఎంఈ ల సంఖ్య 6.3 కోట్ల నుండి సుమారు 7.5 కోట్లకు పెరుగుతుందని అంచనా వేయబడింది, ఇది 2.5 శాతం అంచనా వేసిన వద్ద వృద్ధి చెందుతుంది. ఈ సందర్భంగా వీఫిన్ సొల్యూషన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజా దేబ్‌నాథ్,మాట్లాడుతూ , వీఫిన్‌తో వారి ప్రయాణాన్ని స్వీకరించిన ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మా విస్తరిస్తున్న ఖాతాదారుల జాబితాలో చేరినందుకు మేము సంతోషిస్తున్నాము. ఉజ్జీవన్ వంటి ఆర్థిక సంస్థలు ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నాయి. పర్యావరణ వ్యవస్థను విస్తరించడం, దేశవ్యాప్తంగా సేవలందించని మరియు తక్కువ సేవలందించని వినియోగదారులను చేరుకోవడం కీలకమైనవి. కలిసి, మేము ల్యాండ్‌స్కేప్‌ను మెరుగుపరచడమే కాకుండా, మన ఆర్థిక వ్యవస్థలోని అత్యంత అట్టడుగు వర్గాలకు కూడా చేరుకునేలా సమగ్ర వృద్ధిని ప్రోత్సహించడానికి కూడా మేము సిద్ధంగా ఉన్నాము. అని అన్నారు.

# బీజేపీ తలపెట్టిన నమో యాప్ మైక్రో డొనేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం

## -పాల్గొన్న సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : బీజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారి పిలుపుమేరకు నమో అప్ మైక్రో డొనేషన్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని ఈ రోజు శుక్రవారం నాడు 29/03/2024 ఉదయం 11 గంటలకు సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రారంభించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి విచ్చేసినారు. ఇట్టి కాయాక్రమాన్ని ఉద్దేశించి సంగారెడ్డి అసెంబ్లీ ఇన్చార్జ్ పులిమామిడి రాజు మాట్లాడుతూ నమో యాప్ ద్వారా భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరూ మరియు మన స్నేహితులు, బంధువులు, ప్రతి ఒక్కరు కూడా తనకు తోచినంత ఫండ్ ను వంద రూపాయల నుండి రెండు వేల రూపాయల వరకు నమో యాప్ ద్వారా బిజెపి పార్టీకి చెల్లించవలసిందిగా కోరడం జరిగింది. దీని కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోవు పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త గట్టిగా పని చేసి మన అన్న దుబ్బాక టైగర్, తెలంగాణ ప్రజల గొంతుక మాధవనేని రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి పార్టీ కుటుంబ సభ్యులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఓడెల మాణిక్ రావు, కొలుకూరి రాజశేఖర్ , చారి, పదాధికారి డాక్టర్ రాజు గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, కౌన్సిలర్లు మందుల నాగరాజు, కసిని వాసు, ఎన్నారై విష్ణువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, పాపన్న, శ్రీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి, శ్రీనివాస్, కూచిని సతీష్, జంగన్న, ఆదిత్య, మహిళా నాయకులు సత్యవతి, మీనా గౌడ్, తేజస్విని, అరుణ, ఈశ్వరి రెడ్డి, గొర్రిల్లా శివలింగం, వి.శ్రీశైలం, మల్లెం లక్ష్మణ్, నల్ల సాయి కిరణ్, లింగమూర్తి, సోమశంకర్, నియోజకవర్గంలో ఉన్నటువంటి శక్తి కేంద్రం ఇంచార్జ్ లు, మరియు ఆ పై స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ తల్లిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పండరి తల్లి అనారోగ్యంతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి వారిని పరామర్శించి పండరి కి ధైర్యాన్ని ఇచ్చి డీఎంహెచ్వో తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి వారి వెంట కూతురు శ్రేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం పురపాలక సంఘంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

### ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి బాలసుబ్రమణ్య రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీరప్పబస్తీవాసీ యూత్ కాంగ్రెస్ బస్వరాజ్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ నెల సందర్భంగా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి బాలసుబ్రమణ్యరెడ్డి.ఈ కార్యక్రమం లో ఖాజీపల్లి కిరణ్ ,రాజేందర్ ,సిరాజ్,తౌఫిక్,అంగ్రాజ్, సాయి,మహాదేవ్,సునీల్, నగేష్,షాబాజ్,వంశీ, శివ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పి.వీ నరసింహారావుకి భారతరత్న

# తెలుగుతేజానికి దక్కిన గౌరవం..!

- నేడు చరిత్ర సాధకునికి అరుదైన గౌరవం.
- అపార మేధావికి దేశం ఇస్తున్న గౌరవం.
- మారు మ్రోగనున్న తెలంగాణ పేరు..
- పులకిస్తున్న తెలుగు రాష్ట్రాలు
- నేడు రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు ప్రధానం..!



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఇరు రాష్ట్రాల తెలుగు ప్రజలు సగౌరవంగా తల ఎత్తుకునే అరుదైన ఘట్టం శనివారం జరగబోతుంది..! శనివారం నాడు తెలుగు ప్రజలు సంబరాలు జరుపుకొనే ఒక అరుదైన సందర్భం అవిష్కృతం కాబోతుంది. తెలంగాణ పేరు మారుమ్రోగి తెలంగాణ తల్లి మోములో చిరుదరహాసం నాలుగున్నర కోట్ల ప్రజలు చూడబోతున్నారు..ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన ఒక సాధారణ వ్యక్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ భారతరత్నంగా ఎదిగిన మన ప్రియతమ నేత స్వర్గీయ పీ.వీ నరసింహారావు కు ప్రకటించిన భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అవార్డును శనివారం నాడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకోవడానికి పి.వి నరసింహారావు కుమారుడు పి.వి ప్రభాకర్ రావు ఆయన సతీమణి కుటుంబ సభ్యులతో పాటు శుక్రవారం ఉదయం దేశ రాజధాని ఢిల్లీ బయలుదేరి వెళ్లారు..!!పి.వి కి అందిన పురస్కారం యావత్ ఇరు రాష్ట్ర ప్రజలకు దక్కిన గొప్ప గౌరవంగా భావించవచ్చు..! ఏకాగ్రత,సంకల్పం, కార్యసిద్ధి ఉంటే అసాధ్యం అనేది లేదని నిరూపించిన మన తెలుగు తేజం పి.వి నరసింహారావు విలువలతో కూడిన రాజకీయాలు,మచ్చలేని వ్యక్తిత్వం ఆయన సొంతం..! అత్యున్నత హోదాలో ఉండి దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఆయన తీసుకున్న కీలక నిర్ణయాల పునాదులపై నేడు భారతావని పటిష్టంగా నిలిచిందంటే అతిశయోక్తి కాదు..!! అంతర్జాల పోకడతో కూడుకున్న నేటి రాజకీయ నాయకులకు సైతం పీ.వీ ఆదర్శప్రాయుడే..! నేడు పీ.వీ కుటుంబ సభ్యులు పీ.వీ నరసింహారావు కు ప్రకటించిన భారతరత్న అవార్డు అందుకున్న ఆ క్షణం ఆకాశమంత వెలుగులతో పి.వి చిరుదరహాసం యావత్ భారత దేశ ప్రజల కళ్ళ ముందు కదలబోబోతుంది..! ఏది ఏమైనప్పటికీ పీ.వీ నరసింహారావు చరిత్రలో తనకంటూ కొన్ని పేజీలు లిఖించుకొని చరిత్ర ఉన్నంతకాలం 145 కోట్ల భారత ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం కల్పించుకున్నారు..

## కాటన్ బిగ్ బజార్ నీ ప్రారంభించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని హనుమాన్ కాలనీ వద్ద శుక్రవారం కాటన్ బిగ్ బజార్ ని ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ళ.సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి శాలువా పూలదండతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సిడిసి మాజీ చైర్మన్ నరసింహారెడ్డి తాలూకా ముద్రాస్ సంగం అధ్యక్షులు శంకర్ ముదిరాజ్ అల్లా బకాష్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రహీమ్ సాబ్ భార్య మాతృమూర్తి వారిస్ ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకొని శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యాన్ని చెప్పి అంతక్రియల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి వారి వెంట ఎంపిటిసి లింగ రెడ్డి రాధ కిషన్ జల శంకర్ జల దుర్గయ్య చరణ్ కిష్టయ్య గ్రామ ప్రజలు



నాయకులు తదితరులు పాల్గొన్నారు

